క్లుప్తంగా

విశేష అలంకరణలో నల్ల గంగమ్మ



ప్రత్యేక అలంకారంలో నల్లగంగమ్మ

సంబేపల్లె : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో వెలసిన దేవరరాయి నల్ల గంగమ్మ విశేష అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కాగా అమ్మవారిని మదనపల్లె ఆర్డీఓ మురళీ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. ఆయనకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువాతో సత్కరించారు. కార్య క్రమంలో ఈఓ కొండారెడ్డి, సంఘ సేవకుడు భువనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడూరుకు కొత్త వెలుగులు



వీధిలైట్ల వెలుగుల్లో కోడూరు పట్టణం

రైల్వేకోడూరు అర్బన్ : కోడూరు పట్టణంలో పండుగపూట కొత్త వెలుగులు పట్టణవాసులను ఆకట్టుకుంటున్నాయి. రోడ్ల మధ్యలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో ఏపీ ఎండీసీ నిధులతో బటర్‌ఫ్లై లైట్లను ఏర్పాటు చేశారు. కోడూరుకు కొత్త అందాన్ని తీసుకురా వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాధ్యతల స్వీకరణ

రామాపురం : మండల ఎస్ఐగా ప్రసాద్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. మాట్లాడుతూ మండ లంలో శాంతిభద్రత, పలు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జర గకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జూదం, మట్కా, కోడి పందేలు, పలు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. గ్రామాలలో ఎక్కడైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చి శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

ముమ్మరంగా బస్‌షెల్టర్ పనులు



కొనసాగుతున్న బస్‌షెల్టర్ నిర్మాణ పనులు

రామాపురం : మండల కేంద్రంలోని చిత్తూరు – కర్నూలు జాతీయ రహదారిలో ఆర్‌బీకే, పాలకేంద్రం పక్కన ఉన్న స్థలంలో సుమారు రూ.20లక్షలతో ఆర్టీసీ బస్ షెల్టర్ పనులు వేగంగా జరుగుతున్నాయి. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి విశేష కృషితో ఈ బస్‌షెల్టర్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఎంపీ నిధుల కింద రూ.15 లక్షలు, స్వచ్ఛభా రత్ ఇతరత్రా నిధులు రూ.5లక్షలతో బస్‌షెల్టర్ నిర్మాణంతోపాటు మరుగుదొడ్లు, ఆర్టీసీ టికెట్ కౌంటర్ ఏర్పాటు పనులు చేస్తున్నారు. గతంలో బస్‌షెల్టర్ లేకపోవడంతో ఎండకు, వానకు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, బస్‌షెల్టర్ నిర్మాణంతో మండల వాసులు, ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దానధర్మాలు చేస్తూ సన్మార్గంలో నడవాలి



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

ఓబులవారిపల్లె : దానధర్మాలు చేస్తూ ముస్లిం సోదరులు అందరూ సన్మార్గంలో నడుస్తూ ఐదుపూటల నమాజ్ చేయాలని మతగురువు సుబహాన్ సాహెబ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మదీనా మసీదులో మం డల మహానా మసూరా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ ఈర్ష్యా, ద్వేషాలు విడనాడి సోదరభావాన్ని పెంపొందించుకోవాలని, దైవం చూపిన మార్గంలో నడవాలన్నారు. పర లోకం శాశ్వతమైందని, ఇహ లోకంలో చేసిన పాప పుణ్యాల ఖర్మ ఫలాలు ద్వారా స్వర్గం ప్రసాదించబడుతుందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, పరలో కంలో స్వర్గం ప్రాప్తించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సుంకేసుల రఫీ, ఓబులవా రిపల్లె కమిటీ సభ్యులు, గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శోభ ప్రతి ఇంటా విరియాలి

- గ్రామగ్రామాన సంక్రాంతి సంబరాలు
- ఆనందోత్సవాల నడుమ భోగి వేడుకలు
- పేదలకు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి
- ప్రజలకు పోటీలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు, నాయకులు



లక్కిరెడ్డిపల్లె: ప్రజలతో కలిసి భోగిమంట వద్ద ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



రాజంపేట టౌన్ : చిన్నారిని భోగిపండ్లతో ఆశీర్వదిస్తున్న మహిళలు



రామాపురం: దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం : సంక్రాంతి పండుగ సంబరాలతో ప్రతి ఇంటా ఆనందోత్సవాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడి కోట మోహన్‌రెడ్డిలు ఆకాంక్షించారు. ఆదివారం భోగి పండుగలో భాగంగా మండలంలోని సుద్దమళ్ల గ్రామం యర్రమరెడ్డిగారిపల్లెలో సుమారు 2500 మందికి పైగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. వచ్చిన ప్రజలకు భోజన వసతిని ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ సంతోషం పండుగను జరుపుకోవాల న్నారు. ప్రజల జీవితాలలో సానుకూల మార్పులకు సంకేతం కావాలని, ప్రజలు సిరి సంపదలతో తుల తూగాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవిం చాలని ఆకాంక్షించారు.

శుభాకాంక్షల వెల్లువ..

సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు, యువత, నాయకులు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిలను స్వగృహంలో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, ప్రభా కర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, ఎంపీపీ బాబు, సర్పం చ్‌లు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి, అయూబ్‌ఖాన్, వెంకట్రామిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరె క్టర్ ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ మురళీధర్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, సత్యాయాదవ్ తది తరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్మిక కుటుంబాలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి

రాయచోటి అర్బన్ : సంక్రాంతి సంబరాలతో కార్మిక కుటుంబాలు సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కోరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో 500 మందికి పైగా మున్సిపల్ పారిశుద్ధ్యం, వాటర్ వర్క్స్ కార్మికులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు హర్షాతి రేకాలు వ్యక్తం చేస్తూ శ్రీకాంత్‌రెడ్డి తమను కుటుంబ సభ్యుల వలె గుర్తుపెట్టుకుని గౌరవించి బట్టలు పం పిణీ చేయడం అభినందనీయమంటూ వారు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, కమిషనర్ గంగాప్రసాద్, వైఎ స్సార్‌సీపీ నేతలు మహమ్మద్‌ఖాన్, తబ్రేజ్‌ఖాన్, సాదిక్ అలీ, రౌనఖ్‌హుస్సేన్, చాన్‌బాషా, జాకీర్, ఫయాజ్ అహమ్మద్, అన్నా సలీం, జానం రవీంద్ర, గువ్వల బుజ్జిబాబు, రియాజుర్ రహిమాన్, నవరం గ్ నిస్సార్, జాఫర్ అలీఖాన్, అయ్యవారురెడ్డి, హజ రత్ ఖాదర్‌వలీ, సంజీవయ్య, దేవేంద్ర, కొత్తపల్లె ఇం తియాజ్‌బాషా, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆనందంగా భోగి సంబరాలు

ఓబులవారిపల్లె : మండల వ్యాప్తంగా భోగి పండు గను ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. ఉదయాన్నే భోగి మంటలు వేసి ఇంటిలోని పాత వస్తువులను భోగి మంటలు వేసి పండుగను ఘనం గా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు నూతన వస్త్రా లను ధరించారు. కొర్లకుంట గ్రామంలో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డికి గోవిందంపల్లి గ్రామస్తులు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి మిఠాయిలు తిని పించారు. అలాగే చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు సాయికిషోర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజే శారు. అనంతరం సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి, భోగి పండుకలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని, రైతు పండుగను ఘనంగా నిర్వ హించుకోవాలని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుం టుందని, సీఎం జగన్‌మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని, జగనన్న రైతుల సంక్షేమం కోసం అనుక్షణం కృ షి చేస్తున్నారన్నారు. ఎంపీటీసీ రమేష్ రాజు, ఉపస ర్పంచ్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

పుల్లంపేట : మండలంలోని తిప్పాయిపల్లి గ్రామం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి సహకారంతో ఆదివారం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజే తలకు బహుమతులు అందజేశారు. తమ గ్రామం లో ప్రతి ఏడాది సంక్రాంతికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. సుబ్బారెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరులో..

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలో భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెల్ల వారుజాము నుంచే భోగి మంటలు వేసుకొని ఇంటి ముంగిట వేసిన రంగవల్లులు ఎంతగానో అలరిం చాయి. అనంతరం పిండి వంటలను ఆరగించి ప్రజలు సంతోషంగా పండుగను జరుపుకున్నారు.

ఘనంగా భోగి పండుగ

సిద్దవటం : మండలం లోని అన్నీ గ్రామలలో ఆదివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆదివారం తెల్లవారు జామున గ్రామాలలో పెద్దలు, పిల్లలు భోగి మంట లను వేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతే గాకుం డా నివాస గృహాల్లో చిన్నపిల్లకు తలపై రేగి పం డ్లుపెట్టి తలంట్లు స్నానాలు చేయించారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

లక్కిరెడ్డిపల్లె : సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం భోగి పండుగ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో ఆయన కలిసి భోగి మంటలు వేసి పండుగను ఘనంగా జరుపుకు న్నారు. ప్రతి ఇంటా రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

భోగి వెలుగులు.. ముగ్గుల వాకిళ్లు

రాజంపేట టౌన్ : సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఆదివారం భోగి పండుగను నియోజకవర్గ వ్యాప్తం గా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రాం తాల్లో వేకువజామున నాలుగు గంటల నుంచే ప్రజలు భోగి మంటలను వేయడం ప్రారంభించారు. దీంతో పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా హిం దువుల ఇంటి ముంగిట భోగిమంటలు వెలుగులు విరాజిల్లాయి. ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండే వారు సొంతూళ్లకు రావడంతో అన్ని ప్రాంతాల్లో సం దడి వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా యువకులు పొలంగట్లలో, క్రీడా మైదానాల్లో ఆట లాడుతూ సరదాగా కనిపించారు. కాగా అనేక మం ది మహిళలు తమ ఇంటిలోగిళ్లను సంక్రాంతి సూచికగా రంగవల్లులతో తీర్చిదిద్దారు. చిన్నపిల్లలు ఉన్న ఇళ్లలో ఆదివారం రాత్రి భోగిపండ్ల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా రుల తల్లిదండ్రులు, బంధువులు, ఇరుగు, పొరు గున ఉన్న మహిళలు చిన్న పిల్లలపై భోగిపండ్లు వేసి ఆశీర్వదించారు. దీంతో చిన్న పిల్లలు ఉన్న ఇళ్లలో సందడి వాతావరణం నెలకొంది.

చొప్పా ఆధ్వర్యంలో చీరల పంపిణీ

రాజంపేట : ఏఐటీఎస్ వైస్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చొప్పా ఎల్లారెడ్డి ఆధ్వర్యం లో సిద్దులపల్లి తదితర గ్రామాలకు చెందిన వం దలాది మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆదివారం సిద్దులపల్లిలోని చొప్పా భవన్‌లో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సమే తంగా మహిళలకు చీరలు అందజేశారు.

వేడుకగా సంక్రాంతి సంబరాలు

రాజంపేట రూరల్ : సంక్రాంతి సంబరాలు మండల పరిధిలో ఆదివారం అత్యంత వేడుకగా నిర్వహించు కున్నారు. పట్టణ, రూరల్ పరిధిలోని ప్రతి హిందువు సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించుకోవటం తో ఎటు వైపు చూసిన సంక్రాంతి కళ ఉట్టిపడింది. ప్రతి ఇంటి ముందు వేసిన రంగవల్లులు ఆకట్టు కున్నాయి. గుమ్మం ముందు వేసిన భోగి మంటలు అలరించాయి. కొన్ని చోట్ల మహిళలు భోగి మంటల వద్ద కోలాటాలు చేయటం అలరించాయి. పట్టణం లోని మొహర్‌బాబా నగర్‌లో వేకవజామున భోగి మంటల వద్ద మహిళలు చేసిన కోలాటాలను తిలకిం చేందుకు పలువురు ఆసక్తి చూపడంతో మొహర్‌బా బానగర్‌లో సంక్రాంతి సందండి అంబరాన్నంటిం దని చెప్పవచ్చు.

పండుగ కళ పల్లెకొచ్చింది

రాజంపేట రూరల్ : ప్రతి పల్లెలో పండుగ కళ వచ్చిం దని మండల ఉపాధ్యక్షుడు ఆకేపాటి రంగారెడ్డి తెలి యజేశారు. మండల పరిధిలోని వద్దుకాడపల్లి గ్రామంలో 1200 కుటుంబాల ప్రజలకు ఆకేపాటి గోపాల్ రెడ్డి ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో పెద్దఎ త్తున దుస్తులు (పంచా, చొక్కా) పంపిణీ కార్యక్ర మాన్ని ఆదివారం ఆయన కుమారులు ఆకేపాటి రం గారెడ్డి, ఆకేపాటి మురళీరెడ్డిలు చేపట్టారు. తమ తల్లి దండ్రుల జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేయటం ఎంతో సంతృప్తినిస్తుందని తెలియజేశారు.



రాజంపేట రూరల్: భోగి మంటల వద్ద కోలాటాలు ఆడుతున్న మహిళలు



సిద్దవటం: భోగి మంటలు వేసిన దృశ్యం

దుస్తుల పంపిణీ

రాయచోటి టౌన్ : చెన్నముక్కపల్లె గ్రామ సర్పంచ్ మమత, ఏపీఐఐసీ డైరెక్టర్ రాయవరం శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో 200 మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం గ్రామంలోని పేదలను గుర్తించి 100 మందికి స్త్రీలకు, 100 మంది పురుషులకు దుస్తు లను అందజేశారు.

కోడూరులో..

రైల్వేకోడూరు అర్బన్ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి పండుగ ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. ఆదివారం ప్రతి ఇంటా భోగిమం టలు వేశారు. చక్కని ముగ్గులతో వీధులు అలంకరిం చారు. అలాగే పలు ఆలయాలలో పూజలు నిర్వహిం చారు. ఇతర ప్రాంతాల నుంచి యువకులు గ్రామా లకు చేరుకొని ప్రత్యేక ఆటలు పోటీలు, ముగ్గులపో టీలు నిర్వహించుకున్నారు.



రాయచోటి టౌన్: పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసులరెడ్డి



రాజంపేట : చీరలు పంపిణీ చేస్తున్న చొప్పా ఎల్లారెడ్డి



దుస్తుల పంపిణీలో ఆకేపాటి రంగారెడ్డి



రాయచోటి అర్బన్: పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీలో ఎమ్మెల్యే

విద్యతోపాటు క్రీడలలోనూ రాణించాలి



క్రికెట్ పోటీలలో పాల్గొన్న కొల్లం గంగిరెడ్డి



పోటాపోటీగా ఆడుతున్న రెయిన్‌బో, టైగర్ లెవన్ టీమ్‌లు

రాయచోటి టౌన్ : యువకులు విద్యతోపాటు క్రీడల లోనూ రాణించాలని ఏపీఐఐసీ డైరెక్టర్ రాయవరం శ్రీనివాసుల రెడ్డి అన్నారు. ఆదివారం నక్కవాండ్ల పల్లె వైఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి క్రీడా స్ఫూర్తి పాటించాలని సూచిం చారు. అలాగే యువత చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. అనంతరం రెండు జట్ల మధ్య టాస్ వేసి మంచి ఆటతో పాటు క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు తిరుపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేబీఆర్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

పుల్లంపేట : డీసీసీబీ మాజీ చైర్మన్, వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ మాజీ ఇన్ చార్జ్ కీ.శే.కొల్లం బ్రహ్మానందరెడ్డి జ్ఞాపకార్థం ఆదివారం నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లం గంగిరెడ్డి మాట్లాడుతూ తన అన్న కొల్లం బ్రహ్మానందరెడ్డి జ్ఞాపకార్థం ప్రతి సం క్రాంతికి తమ గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తు న్నామన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన తెలియజేశారు. విజేత లకు బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ముద్దా రామసుబ్బారెడ్డి, కొల్లం యస్పాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ టోర్నీ

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండల కేంద్రమైన పెనగలూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న తలమంచి గిరీషా రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో రెయిన్‌బో టీమ్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. గిరీష్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసిన ఈ టోర్నీలో మొదటి బహుమతి కింద లక్ష రూపాయలు, రెండవ బహుమతి కింద రూ. 50 వేలు ప్రకటించడంతో టోర్నీ ఆసక్తిగా సాగుతోంది. ఈ పోటీలలో మొత్తం 32 టీమ్‌లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 17న ఫైనల్ మ్యాచ్ జరిపి బహుమతులను అందించ నున్నట్లు టీమ్ సభ్యులు తెలిపారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం



దేవేరులతో స్వామి వారు

రామసముద్రం: మండల కేంద్రంలో వెలసిన శ్రీల క్ష్మీజనార్దనస్వామి ఆల యంలో ఆదివారం వైభ వంగా గోదాదేవి కళ్యాణో త్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చ కులు పార్థసారధిబట్టర్, కులశేఖర్‌బట్టర్, అనిల్ వేదమంత్రాలతో గోదాదేవి కళ్యాణో త్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని కళ్యాణోత్సవంను తిలకించారు. అనంతరం భక్తులకు మహామంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కురబలకోటలో..

కురబలకోట: మండలంలోని తెట్టు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో సం క్రాంతిని పురస్కరించుని ఆదివారం గోదా దేవి కల్యాణం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాధ రెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లె వాసవి క్లబ్ సహకారంతో అట్టహాసంగా జరిగింది. గోదా దేవి కల్యాణం ఆమె నిర్మల భక్తికి నిదర్శనమని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. భక్తి శ్రద్ధలతో కల్యా ణాన్ని నిర్వహించారు.

రెడ్డెమ్మతల్లీ.. కరుణించమ్మా

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన శ్రీ రెడ్డెమ్మతల్లిని భక్తులు కరుణించమ్మా అంటూ మొక్కుకొన్నారు. ఆదివారం భోగి పండుగ మరోవైపు శెలవులు కావడంతో అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడిం ది. ఈసందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంతానం కోసం మహిళలు అమ్మవారి ఎదుట వరపడ్డారు

సేవా కార్యక్రమాలు అభినందనీయం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డి

చిన్నమండెం : ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలు అన్నారు. మండలంలోని బోరెడ్డిగారిపల్లె, వండాడి, కదిరివాండ్లపల్లెలలో వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో కీ.శే. చింతం నాగులమ్మ, నారాయణరెడ్డి జ్ఞా పకార్థం డా.ప్రేమ్‌సాగర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, చిం తం కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను సీనియర్ నాయకులు ఆనందరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, దేవనా థరెడ్డిలు ప్రారంభించారు. వండాడి, కదిరివాండ్ల పల్లెలో సర్పంచ్ ముసల్‌రెడ్డి కుటుంబసభ్యుల సహ కారంతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌లను సీనియర్ నాయకులు రంగారెడ్డి, సర్పం చ్ ముసల్‌రెడ్డిలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథ రెడ్డిలు ప్రారంభించారు. గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు బాబు రెడ్డి, మండిపల్లి శివారెడ్డి, వైస్ ఎంపీపీ ఏజాజ్ అలీఖాన్, సర్పంచులు జగన్నాధరెడ్డి, అఫ్రోజ్, నజీ ర్‌అహ్మద్, ఎంపీటీసీలు గంగులయ్య, రమేష్‌బాబు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, నాయకులు యాహియఖాన్, రామచంద్రారెడ్డి, రాజారెడ్డి, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రెడ్డివరప్రసాద్, భూషణ్‌రెడ్డి, ధనంజయ రెడ్డి, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందెలు ఆడుతున్న 11 మంది అరెస్ట్

పీలేరు రూరల్ : మండలంలో 11 మంది కోడిపందెం రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 12,200 నగదు, రెండు కోడిపుంజులు స్వా. దీనం చేసుకున్నట్లు సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సంద ర్భంగా ఆదివారం పీలేరు పట్టణ శివారు ప్రాంతం ఇటుక బట్టీల వద్ద కోడిపందెం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.